# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 2 | సంచిక: 364 | పేజీలు: 5 | వెల: రూ.4/- | సోమవారం 18 ఆగస్టు 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## బెంగళూరులో ఐఫోన్ 17 ఉత్పత్తిని ప్రారంభించిన ఫాక్స్‌కాన్

న్యూఢిల్లీ, ఆగస్టు 17 (నమస్తే ఉదయం)

చెన్నై తర్వాత భారత్‌లో ఐఫోన్లు తయారు చేస్తున్న రెండో ప్లాంట్ ఇదిఈ యూనిట్ కోసం ఫాక్స్‌కాన్ దాదాపు రూ. 25,000 కోట్ల పెట్టుబడి2025లో 6 కోట్ల ఐఫోన్లను తయారు చేయడమే యాపిల్ లక్ష్యంఅమెరికాలో అమ్ముడవుతున్నవి 'మేడ్ ఇన్ ఇండియా' ఐఫోన్లేనన్న టిమ్ కుక్ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల తయారీలో ప్రపంచ ప్రఖ్యాత సంస్థ ఫాక్స్‌కాన్, భారత్‌లో తన కార్యకలాపాలను మరింత విస్తరించింది. టెక్ దిగ్గజం యాపిల్‌కు చెందిన సరికొత్త ఐఫోన్ 17 ఉత్పత్తిని బెంగళూరులోని తన ప్లాంట్‌లో ప్రారంభించినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. ఇప్పటికే చెన్నైలోని యూనిట్‌లో ఐఫోన్ల తయారీ జరుగుతుండగా, ఇప్పుడు బెంగళూరులోనూ ఈ ప్రక్రియ మొదలుకావడం 'మేడ్ ఇన్ ఇండియా' ప్రణాళికలకు పెద్ద ఊపునిచ్చినట్లయింది.

# నీటి వాటాలు తేల్చాల్సిన బాధ్యత కేంద్రానిదే

మా అవసరాలు తీరకుండా నిర్మాణాలు ఎలా

విశాఖలో తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

విశాఖ, ఆగస్టు 17 (నమస్తే ఉదయం)

తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విశాఖపట్నలో కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ తెచ్చుకున్నదే నదీ జలాల కోసం, బీడు భూములను సాగులోకి తెచ్చుకోవడం కోసమని చెప్పిన భట్టి విక్రమార్క.. వరద జలాలపై ఇరు రాష్ట్రాల వాటా తేలిన తర్వాత కొత్త ప్రాజెక్టులు నిర్మించుకుంటే న్యాయబద్ధంగా ఉంటుందన్నారు. 'మా అవసరాలు తీరకుండా దిగువ ప్రాజెక్టులు నిర్మిస్తే.. ఆ తర్వాత కేటాయింపుల సమస్యలు ఎక్కువవుతాయి' అని భట్టి అన్నారు. నీటి వాటాలను తేల్చాల్సిన బాధ్యత కేంద్రానిది అని చెప్పిన భట్టి.. రాజకీయ ప్రయోజనాల కంటే రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యమని చెప్పారు. ఇందిరాసాగర్, రాజీవ్ సాగర్, దేవాదుల వంటి గోదావరిపై మేం చేపట్టిన ప్రాజెక్టులు పూర్తి కాలేదని.. మా ప్రాజెక్టుల నిర్మాణం తర్వాత వాటాలు తేల్చి మిగిలిన వాటిని సమృద్ధి గా వాడుకోవచ్చని ఆయన అన్నారు. తెలంగాణ కాంగ్రెస్‌లో విభేదాల గురించి అడిగిన ప్రశ్నకు సమాధానంగా భట్టి.. తెలంగాణ కాంగ్రెస్‌లో అసమ్మతి లేదని వ్యాఖ్యానించారు. పార్టీ బలంగా ఉండాలని రాజగోపాల్‌రెడ్డి కూడా కోరుతున్నారని భట్టి చెప్పుకొచ్చారు. భవిష్యత్‌లో ఏపీలో కూడా కాంగ్రెస్ బలపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. చంద్రబాబు, రేవంత్, రాహుల్ గురించి వైఎస్ జగన్ హాట్ లైన్ వ్యాఖ్యలపై స్పందించిన భట్టి.. అవి వ్యక్తిగతమైన రాజకీయ ఆరోపణలు అని చెప్పుకొచ్చారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా పార్టీ విధానాలు విశాలమైన ప్రయోజనాలతో ఉంటాయి తప్ప సంకుచితమైన మనస్తత్వంతో ఉండవన్నారు.





## అన్ని పార్టీలు మాకు సమానమే

- ఎవరిపైనా భేదభావాలు ఉండవు
- అనవసర రాద్ధాంతం తగదు
- రాజ్యాంగ సంస్థలకు అవమానం
- ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వ్యాఖ్యలు
- రాహుల్ గాంధీ ఓట్ చోర్ ఆరోపణలకు ఖండన

న్యూఢిల్లీ, ఆగస్టు 17 (నమస్తే ఉదయం)

లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఓట్ల దొంగతనం పై చేసిన ఆరోపణలపై ఎన్నికల సంఘం స్పష్టమైన సమాధానం ఇచ్చింది. భారత ప్రధాన ఎన్నికల అధికారి జ్ఞానేష్ కుమార్ మాట్లాడుతూ, "ఎలక్షన్ కమిషన్‌కు అన్ని పార్టీలు సమానమే. ఈసీకి ఎలాంటి భేదభావాలు ..మిగతా 2లో

# ఓట్ల 'చోరీ' కానివ్వం

ఎస్ఐఆర్‌తో బీజేపీ, ఈసీ ఉమ్మడి కుట్ర : రాహుల్‌గాంధీ

ఓటర్ అధికార్ యాత్ర కార్యక్రమంలో బీజేపీపై రాహుల్ ఫైర్

ఎస్ఐఆర్‌తో బిహార్ ఎన్నికలను తస్కరించే కుట్ర

బీజేపీ, ఈసీ పన్నాగాన్ని ఇండియా కూటమి అడ్డుకుంటుందని వెల్లడి



న్యూఢిల్లీ, ఆగస్టు 17 (నమస్తే ఉదయం)

బీజేపీతో కుమ్మక్కై ఓట్లను భారత ఎన్నికల సంఘం (ఈసీ) దొంగిలిస్తోందని యావత్ దేశానికి ఇప్పుడు తెలుసని లోక్‌సభ విపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. ఈ కుట్రలో వాళ్లను ఇండియా కూటమి నెగ్గనివ్వదని ఆయన స్పష్టం చేశారు. 'ఓటరు జాబితా సమగ్ర సవరణ' ద్వారా ఓటరు జాబితాల్లోకి ఓటర్లను కలిపి, తీసివేసి బిహార్ అసెంబ్లీ ఎన్నికలనూ తస్కరించాలని ఈసీ, బీజేపీ కుట్ర పన్నాయని ఆయన వ్యాఖ్యానించారు. బిహార్‌లోని 20 జిల్లాల్లో 1,300 కి.మీ పరిధిలో ఆయన 'ఓటర్ అధికార్ యాత్ర'ను చేయనున్నారు. ఆదివారం ఈ యాత్ర ప్రారంభోత్సవం సందర్భంగా బిహార్‌లోని ససారంలో నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ అగ్రనేత ప్రసంగించారు.

బిహార్‌లో ఓట్ల చోరీకి పాల్పడేందుకు వాళ్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశాన్ని ఇవ్వబోమని రాహుల్ గాంధీ అన్నారు. పేదల చేతిలో ఉన్న ఏకైక శక్తి ఓటుహక్కు మాత్రమేనని, దాన్ని పేదలకు దూరం కాకుండా చూస్తామని ప్రకటించారు. భారత రాజ్యాంగాన్ని ధ్వంసం చేసేందుకు ఆర్ఎస్ఎస్, బీజేపీ యత్నిస్తున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ రాజ్యాంగాన్ని ..మిగతా 3లో

# ఉప రాష్ట్రపతి అభ్యర్థి రాధాకృష్ణన్

-మహారాష్ట్ర గవర్నర్‌కు సువర్ణ అవకాశం

-పట్టం కట్టిన ఎన్డీఏ పార్టీలు



న్యూఢిల్లీ, ఆగస్టు 17 (నమస్తే ఉదయం)

ఉప రాష్ట్రపతి అభ్యర్థిపై కసరత్తు ముమ్మరం చేసిన భారతీయ జనతా పార్టీ (బీజేపీ).. ఆదివారం కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్డీఏ ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్ ను బీజేపీ అధిష్టానం ప్రకటించింది. ఈ మేరకు బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా ప్రకటన విడుదల చేశారు. సీపీ రాధాకృష్ణన్ స్వస్థలం తమిళనాడు.. గతంలో కోయంబత్తురు ఎంపీగా పనిచేసిన రాధాకృష్ణన్.. ప్రస్తుతం మహారాష్ట్ర గవర్నర్‌గా ఉన్నారు. ఆయన గతంలో తమిళనాడు బీజేపీ అధ్యక్షుడిగా పనిచేశారు. ఢిల్లీలో జరిగిన బీజేపీ పార్లమెంటరీ బోర్డ్ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ భేటీలో ప్రధాని మోదీతో పాటు పార్టీ అగ్రనేతలు నడ్డా, అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్ పాల్గొన్నారు.. ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎంపికపై చర్చించిన నేతలు సీపీ రాధాకృష్ణన్ ను ఫైనల్ చేశారు. చంద్రపురం పొన్నుస్వామి రాధాకృష్ణన్ అక్టోబర్ 20, 1957న తమిళనాడులోని తిరుప్పూర్‌లో జన్మించారు. ఆయన 2003 నుంచి 2006 వరకు తమిళనాడు రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేశారు. రాధాకృష్ణన్ తన రాజకీయ ప్రయాణంలో అనేక కీలక పదవులను నిర్వహించారు. ఆయన జూలై 31, 2024న ..మిగతా 2లో



## రాజగోపాల్‌రెడ్డిపై యాక్షన్!

న్యూఢిల్లీ, ఆగస్టు 17 (నమస్తే ఉదయం)

గాంధీభవన్‌లో టీపీసీసీ క్రమ శిక్షణ కమిటీ సమావేశం ప్రారం భమైంది. క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవి అధ్యక్షతన సమావేశం జరుగుతోంది. ఈ సమావేశంలో కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అంశం పై చర్చ జరిగే అవకాశం ఉంది. ఇటీవల కాలంలో సీఎం రేవంత్ రెడ్డిపై కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పదే పదే అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి క్రమశిక్షణ కమిటీ నోటీసులు ఇచ్చే చాన్స్ ఉంది. అంతకుముందు టీపీసీసీ ..మిగతా 3లో

## అంబేడ్కర్ భావాలకు ద్రోహం చేశారు: మోదీ

ఢిల్లీలో ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వేను ప్రారంభించిన మోదీ

రూ. 11 వేల కోట్లతో అభివృద్ధి పనులు!

ఢిల్లీలో జరుగుతున్న అభివృద్ధి గురించి హర్షం వ్యక్తం చేసిన మోదీ



న్యూఢిల్లీ, ఆగస్టు 17 (నమస్తే ఉదయం)

రాజ్యాంగాన్ని తలపై పెట్టుకుని నృత్యం చేసేవారు దానిని తుంగలో తొక్కారని, బీఆర్ అంబేడ్కర్ భావాలకు ద్రోహం చేశారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆరోపించారు. ఆదివారం ఢిల్లీలో రెండు జాతీయ రహదారుల ప్రాజెక్టులను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్‌పై ఈ మేరకు విమర్శించారు. గత ప్రభుత్వాలు సఫాయి చట్టం తీసుకొచ్చి వారిని బానిసలుగా చూశాయని అన్నారు. ముందస్తు సమాచారం లేకుండా పనికి హాజరు కాకపోతే పారిశుధ్య కార్మికులను ఒక నెల పాటు జైలుకు పంపే నిబంధన ఢిల్లీ మున్సిపల్ ..మిగతా 3లో

# ఓట్లు 'చోరీ' కానివ్వం

మొదటి పేజీ తరువాయి...

పరిరక్షించేందుకే 'ఓటర్ అధికార్ యాత్ర'ను ప్రారంభించామని వెల్లడించారు. యావత్ దేశంలో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ఓట్ల చోరీ జరిగిందన్నారు.

### ఓటర్ల చేరికల వల్లే బీజేపీ గెలిచింది

ప్రతీ ఎన్నికలోనూ బీజేపీయే గెలుస్తోంది. అన్ని ఒపీనియన్ పోల్స్ కూడా మహారాష్ట్రలో ఇండియా కూటమే గెలుస్తుందని చెప్పాయి. లోక్‌సభ ఎన్నికల్లో మహారాష్ట్రలో మా కూటమి బాగా రాణించింది. నాలుగు నెలల తర్వాత అదే రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం బీజేపీ కూటమి స్వీప్ చేసింది. దానిపై మేం ఆరాతీస్తే, 1 కోటి మంది ఓటర్లను మహారాష్ట్ర ఓటరు జాబితాల్లో ఈసీ చేర్చడం వల్లే బీజేపీకి అనుకూలంగా ఫలితం వచ్చిందని తేలింది. ఓటర్ల చేరికలు ఎక్కువగా జరిగిన అసెంబ్లీ స్థానాల్లో బీజేపీ గెలిచింది. అందుకే మేం మహారాష్ట్ర పోలింగ్‌కు సంబంధించిన వీడియో ఫుటేజీని ఇవ్వమని ఈసీని అడిగాం. అయితే వాళ్లు ఇవ్వలేదు. దీంతో మేం మరింత ఆరాతీస్తే, కర్ణాటకలోని ఓ అసెంబ్లీ స్థానం పరిధిలో 1 లక్షకుపైగా ఓట్ల చోరీ జరిగిందని వెల్లడైంది. ఆ కారణం వల్లే అక్కడి లోక్‌సభ స్థానంలో బీజేపీ గెలిచిందని గుర్తించాం. ఈవివరాలను నేను మీడియాకు వెల్లడించాక, అఫిడవిట్‌ను దాఖలు చేయమని ఈసీ నాకు ఆదేశాలు ఇచ్చింది. అయితే బీజేపీని ఏమీ అడగలేదు. బిహార్‌లోనూ అదేవిధంగా ఓట్ల చోరీ జరుగుతోంది. అయితే దాన్ని మేం వాళ్లను అనుమతించం

రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ఎంపీ

### నిజమైన కులగణనను మోదీ చేయించరు

'ప్రధానమంత్రి నరేంద్రమోదీ నిజమైన కులగణనను చేయించరని నాకు తెలుసు. ఇండియా కూటమి మాత్రమే సిసలైన కులగణనను చేయించగలదు. ఓట్ల చోరీకి మేం అడ్డుకట్ట వేస్తాం. ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ూ×=)తో ముడిపడిన నిజాలను బయటికి తెస్తాం. నేను మనసారా లాలూజీకి ధన్యవాదాలు చెబుతున్నాను. ఇంటి బయటికి వెళ్లొద్దని డాక్టర్ చెప్పినా వినకుండా నా కోసం ఇక్కడికి లాలూజీ వచ్చారు' అని రాహుల్ గాంధీ తెలిపారు.

### బీజేపీని తప్పించకుంటే ఓట్లు, హక్కులు, రాజ్యాంగంకు ముప్పు : ఖర్గే

దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన వాళ్లంతా మనకు ఓటుహక్కును ప్రసాదించారని, ఈ హక్కును సవాల్ చేసేలా ఎర్రకోటలో ప్రధాని మోదీ ప్రసంగించారని కాంగ్రెస్ పార్టీ చీఫ్ మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. భారతదేశ స్వాతంత్ర్యానికి వ్యతిరేకంగా ఆర్‌ఎస్‌ఎస్ పనిచేసిందన్నారు. మహాత్మాగాంధీ హత్యకు ఆర్‌ఎస్‌ఎస్ ప్రధాన కారణమని ఆరోపించారు. స్వాతంత్ర్య పోరాట సమయంలో ఎంతమంది ఆర్‌ఎస్‌ఎస్ నేతలు జైలుకు వెళ్లారో చెప్పాలని మోదీని ఖర్గే ప్రశ్నించారు. కనీస అర్హత లేని వాళ్ల పేర్లను ఎర్రకోట వేదికగా ప్రధాని మోదీ ప్రస్తావించడం తప్పు అన్నారు. ప్రధాని మోదీ చాలా ప్రమాదకారి అని, ఆయన్ను అధికారం నుంచి తప్పించకుంటే ఓట్లు, హక్కులు, స్వేచ్ఛ, రాజ్యాంగం అన్నీ ప్రమాదంలో పడతాయని ఖర్గే వ్యాఖ్యానించారు. ఆర్‌ఎస్‌ఎస్‌కు బ్రిటీష్ వాళ్లతో కలిసి పనిచేసిన చరిత్ర ఉందన్నారు. బీజేపీ వాళ్లు ఓట్ల చోరీకి యత్నిస్తున్నారని, మోదీ సర్కారుకు ఏజెంటులా ఈసీ పనిచేస్తోందని ఆయన ధ్వజమెత్తారు. వచ్చే బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌డీఏ కూటమికి ప్రజలు తగిన శాస్తి చేస్తారన్నారు.

### ఎన్‌డీఏను ఇండియా ఓడించబోతోంది : లాలూ

'బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌డీఏ కూటమిని ఇండియా కూటమి ఓడించబోతోంది. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు ఎన్‌డీఏ కూటమిని ఓడించక తప్పదు. ఎమర్జెన్సీ కాలం కంటే దారుణమైన పరిస్థితులు ఇప్పుడు మన దేశంలో ఉన్నాయి. ఇలాంటి సమయంలో రాహుల్ గాంధీ మాతో ఉండటం చాలా మంచి విషయం. ఆయన యాత్రతో ప్రజలకు ఇండియా కూటమి మరింత చేరువ అవుతుంది' అని ఈసందర్భంగా ఆర్‌జేడీ చీఫ్ లాలూప్రసాద్ యాదవ్ తెలిపారు.

ఓట్ల చోరీకి ఈసీని బీజేపీ వాడుకుంటోంది : తేజస్వి

'ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) అనేది ఓట్ల లూటీ తప్ప మరొకటి కాదు. ప్రజల ఓట్లను చోరీ చేసేందుకు ఈసీ యత్నిస్తోంది. ఎట్టి పరిస్థితుల్లోనూ దాన్ని జరగనివ్వం. బీఆర్ అంబేద్కర్ మనకు ఓటు హక్కును ఇచ్చారు. కానీ ఈసీ ద్వారా దాన్ని ప్రజల నుంచి తస్కరించేందుకు బీజేపీ ప్లాన్ వేసింది. బీజేపీ చెప్పినట్టుగానే ఈసీ పనిచేస్తోంది.



# అంబేడ్కర్ భావాలకు ద్రోహం చేశారు: మోదీ

మొదటి పేజీ తరువాయి...

కార్పొరేషన్ చట్టం 1957లో ఉందని ఆరోపించారు. అటువంటి అన్యాయపరమైన చట్టాలను తమ ప్రభుత్వమే రద్దు చేసిందని అని పేర్కొన్నారు.హరియాణాలో ప్రతి ఉద్యోగ నియామకం అవినీతి ప్రభావానికి లోనైందని ప్రధాని మోదీ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వాల కాలంలో హరియాణాలో డబ్బు ఖర్చు చేయకుండా నియామకం పొందడం కష్టంగా ఉండేది. కానీ హరియాణానలో నయాబ్ సింగ్ సైనీ నాయకత్వంలో బీజేపీ ప్రభుత్వం పూర్తి పారదర్శకతతో లక్షలాది మంది యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చిందని పేర్కొన్నారు.రూ. 11వేల కోట్ల వ్యయంతో చేపట్టిన ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వే, అర్బన్ ఎక్స్‌టెన్షన్ రోడ్‌తో, దేశ రాజధాని దిల్లీని అనుసంధానం చేయటం వల్ల ప్రయాణ సమయం మరింత తగ్గుతుందన్నారు. గత 11ఏళ్లలో దేశవ్యాప్తంగా రికార్డుస్థాయిలో మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు చేపట్టినట్లు ప్రధాని తెలిపారు. ఎన్‌డీఏ పాలనలో సంస్కరణలు నిరంతరం కొనసాగుతాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. జీఎస్‌టీ చట్టాన్ని సరళతరం చేయటంతోపాటు పన్నుల శ్లాబ్‌లను సవరించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు."స్వాతంత్ర్య మహోత్సవాల మధ్య దేశ రాజధాని దిల్లీ, దేశంలో జరుగుతున్న అభివృద్ధికి సాక్ష్యంగా నిలుస్తోంది. దిల్లీకి ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వే-అర్బన్ ఎక్స్‌టెన్షన్ రోడ్‌తో కనెక్టివిటీ లభించింది. దీనివల్ల దిల్లీ, గురుగ్రామ్ మొత్తం ఎన్‌సీఆర్ ప్రజలకు ప్రయోజనం కలుగనుంది. దీంతో సమయం ఆదా అవుతుంది. పంద్రాగస్టున ఎర్రకోట నుంచి నేను దేశ ఆర్థిక వ్యవస్థ, ఆత్మనిర్భరత, దేశం ఆత్మవిశ్వాసంపై నమ్మకంతో మాట్లాడాను. నేటి భారత్ ఏం ఆలోచిస్తుంది, దాని కలలు ఏమిటి, సంకల్పం ఏమిటి అనే విషయాలను నేడు ప్రపంచమంతా చూస్తోంది. ప్రపంచం భారత్‌ను చూసినప్పుడు మొదటి దృష్టి దేశ రాజధానిపై పడుతుంది. అందుకే దిల్లీని అభివృద్ధికి మోడల్‌గా చేయాలి. అభివృద్ధి చెందుతున్న భారత రాజధాని అని అనిపించాలి" రేఖా గుప్తా నాయకత్వంలో దిల్లీలో జరుగుతున్న అభివృద్ధి గురించి మోదీ హర్ష వ్యక్తం చేశారు. బీజేపీ ప్రభుత్వం యమునా నది శుభ్రపరిచే పనిలో నిరంతరం నిమగ్నమై ఉండటం తనకు సంతోషంగా ఉందన్నారు. ఈ కాలంలో యమునా నది నుంచి 16 లక్షల మెట్రిక్ టన్నుల బురదను తొలగించినట్లు తనకకు సమాచారం అందిందని తెలిపారు. అంతేకాకుండా, దిల్లీలో చాలా తక్కువ సమయంలోనే 650 దేవి ఎలక్ట్రిక్ బస్సులు ప్రారంభించారని పేర్కొన్నారు. భవిష్యత్తులో, ఈ ఎలక్ట్రిక్ బస్సులు దాదాపు 2,000 సంఖ్యను అధిగమిస్తాయని వివరించారు. ఇది గ్రీన్ దిల్లీ - క్లీన్ దిల్లీ మంత్రాన్ని మరింత బలోపేతం చేస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు.'చాలా సంవత్సరాల తర్వాత, దేశ రాజధానిలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడింది. గత ప్రభుత్వాలు దిల్లీని ఎలా నాశనం చేసి, ఇంత లోతైన గొయ్యిలోకి నెట్టాయో మనం చూడవచ్చు. మొదట ఆ గొయ్యిని నింపడానికి చాలా కృషి చేస్తాం. ఆ తర్వాతే పురోగతి కనిపిస్తుంది. దిల్లీలో మీరు ఎంచుకున్న ప్రభుత్వం కష్టపడి పనిచేస్తుందని, నగరం సమస్యల నుంచి త్వరలో బయటపడుతుందని నాకు నమ్మకం ఉంది' అని మోదీ అన్నారు

# ఉప రాష్ట్రపతి అభ్యర్థి రాధాకృష్ణన్



మొదటి పేజీ తరువాయి...

మహారాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు, ఆయన ఫిబ్రవరి 18, 2023 నుండి జూలై 30, 2024 వరకు జార?ండ్ గవర్నర్‌గా పనిచేశారు. మార్చి నుండి జూలై 2024 వరకు తెలంగాణ గవర్నర్‌గా, మార్చి నుండి ఆగస్టు 2024 వరకు పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గా అదనపు బాధ్యతలు కూడా నిర్వహించారు.

1998, 1999లో కోయంబత్తూరు నుంచి లోక్‌సభకు రెండు సార్లు ప్రాతినిధ్యం వహించారు. బిజెపికి అనుబంధమైన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్), భారతీయ జనసంఘ్‌లతో ఆయన తన రాజకీయ ప్రయాణాన్ని ప్రారంభించారు.

బిజెపి తమిళనాడు అధ్యక్షుడిగా, రాధాకృష్ణన్ నదుల అనుసంధానం, ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడం, అంటరానితనాన్ని నిర్మూలించడం వంటి అంశాలపై దృష్టి సారించి 93 రోజుల రథయాత్రను ప్రారంభించారు. పార్లమెంటులో, ఆయన వస్త్రాలపై స్టాండింగ్ కమిటీకి అధ్యక్షత వహించారు.. ఆర్థిక, ప్రభుత్వ సంస్థలకు సంబంధించిన అనేక కమిటీలకు ప్రాతినిధ్యం వహించారు.

కాగా.. ఈనెల 19న ఎన్డీఏ పార్లమెంటరీ బోర్డు సమావేశం జరగనుంది. ఆ భేటీలో ఉపరాష్ట్రపతి అభ్యర్థిని ప్రకటించనున్నారు. ఈ నెల 21న ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థి నామినేషన్ దాఖలు చేసే అవకాశం ఉంది.. సెప్టెంబర్ 9న ఉపరాష్ట్రపతి ఎన్నిక జరగనుంది.

# అన్ని పార్టీలు మాకు సమానమే

మొదటి పేజీ తరువాయి...

ఉండవు. కానీ కొందరు నేతలు ఓటు చోరీ పేరుతో అనవసర రాద్ధాంతం చేస్తున్నారు. ఇలాంటి వ్యాఖ్యలు చేయడం రాజ్యాంగ సంస్థలను అవమానించడమే అని చెప్పవచ్చు. బిహార్‌లో ఓటరు జాబితా సమగ్ర సవరణ పై ప్రతిపక్షాలు ఆరోపణలు చేయడం సరికాదు. ఓటరు జాబితాను బూత్ లెవల్‌లోనే ప్రతి పార్టీ చూసుకుంటుంది. ఎన్నికల సంస్కరణ చర్యల్లో భాగంగానే పలు రాష్ట్రాల్లో ఓటరు జాబితాను సవరిస్తున్నాం. ప్రధాన ఎన్నికల అధికారి రాహుల్ గాంధీ విమర్శలపై మాట్లాడుతూ.. "రాహుల్ గాంధీ తాను చేసిన ఓట్ చోరీ ఆరోపణలు, విమర్శలపై 7 రోజుల్లోగా అఫిడవిట్ సమర్పించాలి. లేకపోతే తాను చేసిన అసత్య, నిరాధార ఆరోపణలపై దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి. అంతేగానీ మూడవ ప్రత్యామ్నాయం లేదు. ఏడు రోజుల్లో ప్రమాణ పత్రం అందకపోతే, ఈ ఆరోపణలన్నీ నిరాధారమైనవని ప్రజలు అర్థం చేసుకోవాలి. ఎవరైనా ఎన్నికల సంఘం డేటా కాకుండా ఒక పీపీటీని సమర్పిస్తే, ఈ విధంగా తప్పుడు డేటాను అందించడం, పోలింగ్ అధికారి ఈ మహిళ రెండుసార్లు ఓటు వేసిందని చెప్పారనడం వంటివి తీవ్రమైన విషయాలపై ఎన్నికల సంఘం ప్రమాణ పత్రం లాంటివి లేకుండా చర్యలు తీసుకోదు" అని అన్నారు. ప్రధాన ఎన్నికల అధికారి జ్ఞానేష్ కుమార్ మాట్లాడుతూ, "ప్రపంచంలోనే అతిపెద్ద ఓటర్ల జాబితా మనది. అతిపెద్ద ఎన్నికల సిబ్బంది, అత్యధిక ఓటర్లు ఉన్న దేశంలో ఉన్నాం. మీ పేరు ఓటర్ల జాబితాలో రెండు చోట్ల ఉంటే, మీరు రెండుసార్లు ఓటు వేశారని.. చట్టవిరుద్ధంగా అలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదు. రాహుల్ గాంధీ చేసిన వోట్ చోరీ, రెండు సార్లు ఓట్లు వేశారన్న ఆరోపణల తర్వాత ఎన్నికల సంఘం మౌనంగా ఉండటం వీలుకాదు. కనుక ఎంపీ రాహుల్ గాంధీ తాను చేసిన ఆరోపణలకు సంబంధించి ప్రమాణ పత్రం సమర్పించాలి లేదా దేశానికి క్షమాపణ చెప్పాలి" అని స్పష్టం చేశారు. బిహార్ లో ఎన్నికల తరుణంలో రాహుల్ గాంధీ ఓట్ల తొలగింపుపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఉద్దేశపూర్వకంగానే ప్రతిపక్షాలకు చెందిన ఓట్లు పోతున్నాయని ఆరోపించారు. కొన్నిచోట్ల ఒకే వ్యక్తికి ఒకటి కంటే ఎక్కువ ఓట్లు ఉన్నాయని చెప్పడం రాజకీయంగా దుమారం రేపింది.



## హలో హైదరాబాద్ స్పోర్ట్స్, ఈవెంట్స్ ఆధ్వర్యంలో 3కే హ్యాండ్లూమ్ శారీ వాక్‌లో పాల్గొన్న ప్రేమ కుమార్ దంపతులు

కూకట్‌పల్లి, ఆగస్టు 17 (నమస్తే ఉదయం)హలో హైదరాబాద్ స్పోర్ట్స్, ఈవెంట్స్ కమిటి లక్ష్మీ ఆధ్వర్యంలో 3కే హ్యాండ్లూమ్ శారీ వాక్ లో ప్రేమ కుమార్ దంపతులు పాల్గొని కూకట్‌పల్లి లోని జెఎన్‌టియు వద్ద ప్రారంభమై ఫోరం మాల్ వరకు ఘనంగా హ్యాండ్లూమ్ శారీ వాక్ నిర్వహించారు. మన దేశ హస్తకళల ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేయడం చేనేత వస్త్రాల వినియోగాన్ని ప్రోత్సహించడం ప్రధాన ఉద్దేశ్యంగా ఈ కార్యక్రమం జరిపారు. ఈ వేడుకలో కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ సతీమణి విజయలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొని హస్తకళాకారుల కష్టాలు గుర్తించి వారిని ఆదరించాల్సిన అవసరాన్ని వివరించారు. అనంతరం ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ "చేనేత వస్త్రాలు మన సంప్రదాయం, సంస్కృతి, గౌరవానికి ప్రతీకలు. ప్రతి ఒక్కరూ హ్యాండ్లూమ్ ఉత్పత్తులను ప్రోత్సహిస్తేనే స్థానిక కార్మికులకు ఉపాధి లభిస్తుంది, దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుంది" అని పేర్కొన్నారు. అందరూ సంప్రదాయ శారీలతో నడిచి చేనేత వస్త్రాల అందాన్ని ప్రదర్శించారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు మరింతగా జరగాలని ప్రేమ కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విజయలక్ష్మి జెఎన్‌టియు ఆడిటోరియంలో దీప ప్రజ్వలన జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం హ్యాండ్లూమ్ వస్త్రాల ప్రాముఖ్యత, చేనేత కార్మికుల కృషి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, వీర మహిళలు, కార్యకర్తలు, అనేక మంది స్థానిక మహిళలు, యువతీయువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



## ప్రజలకు ఆధునిక వైద్య సదుపాయాలు అందించేందుకు కృషి

### మక్తల్‌లో 150 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి వాకిటి శ్రీహరి



మక్తల్,ఆగస్టు,17,(నమస్తే ఉదయం): మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో నిర్మాణంలో ఉన్న 150 పడకల నూతన ఆసుపత్రిని రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి పరిశీలించారు. ఆసుపత్రి నిర్మాణ పురోగతిని సమీక్షిస్తూ, పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అత్యాధునిక వైద్య సదుపాయాలు అందేలా అధికారులను మంత్రి ఆదేశించారు.



## రాజగోపాల్‌రెడ్డిపై యాక్షన్!

మొదటి పేజీ తరువాయి...

క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవి.. వరంగల్ కాంగ్రెస్ రాజకీయాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా మల్లు రవి మాట్లాడుతూ.. 'వరంగల్ పంచాయతీపై నలుగురిని అక్కడికి పంపాలని నిర్ణయం తీసుకున్నాం. వారు ఎవరెవరు అనేది పార్టీ సూచిస్తుంది. నేను మంటలు పెట్టడానికి లేను. చల్లార్చే పనిలో ఉన్నాను. నా పని ఫైరింజన్ చేసే పని. పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ నాతో మాట్లాడారు. రాజగోపాల్ రెడ్డి స్టేట్‌మెంటలపై చర్చ చేశారు.. పరిశీలిస్తాం' అని చెప్పుకొచ్చారు. ఇదిలా ఉండగా.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి పదే పదే ఆరోపణలు చేస్తున్న విషయం తెలిసిందే. తనకు మంత్రి పదవి ఇవ్వాలని రాజగోపాల్ రెడ్డి గత కొంతకాలంగా డిమాండ్ చేస్తున్నారు. రాజగోపాల్ రెడ్డి బీజేపీ నుంచి కాంగ్రెస్‌లో చేరితే మంత్రి పదవి ఇస్తామని పార్టీ పెద్దలు చెప్పారని, కానీ మాట తప్పారని రాజగోపాల్ రెడ్డి ఆరోపిస్తున్నారు. మంత్రి పదవి లభించలేదనే కారణంతో అసహనానికి గురైన రాజగోపాల్ రెడ్డి చాలా సార్లు తన అసంతృప్తిని బహిరంగంగానే వెల్లడించారు.

# కొత్తకోటలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

## శ్రీకృష్ణ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే జిఎంఆర్





కొత్తకోట, ఆగస్టు,17,(నమస్తే ఉదయం): కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని శ్రీకృష్ణ దేవాలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి,స్థానిక శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి భగవంతుని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయంలో భక్తి వాతావరణంలో హారతులు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

అనంతరం శ్రీకృష్ణ భక్త బృందం ఆధ్వర్యంలో జరిగిన శోభాయాత్రలో మంత్రి డా.వాకిటి శ్రీహరి,ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి భక్తులతో కలిసి పాల్గొని శ్రీకృష్ణుని జయజయధ్వానాలతో శోభాయాత్రను ఉత్సాహభరితంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి డాక్టర్ బి జె బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





మూలమల్ల వెంకటేశ్వర రెడ్డిని షాలువాతో సత్కరించిన మంత్రి శ్రీహరి, ఎమ్మెల్యే జిఎంఆర్

## వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వెంకటేశ్వర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మంత్రి వాకిటి, ఎమ్మెల్యే జిఎంఆర్

కొత్తకోట, ఆగస్టు 27(నమస్తే ఉదయం) కొత్తకోట మండలం రామకృష్ణాపురం గ్రామానికి చెందిన మదనాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మూలమల్ల వెంకటేశ్వర్ రెడ్డి జన్మదిన సందర్భంగా రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే జిఎంఆర్ లు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్తకోట పట్టణంలో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా శ్రీకృష్ణ ఆలయానికి విచ్చేసిన సందర్భంగా పశుసంవర్ధక శాఖ వాకిటి శ్రీహరి ,దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి లు మూలమల్ల వెంకటేశ్వర్ రెడ్డి బర్త్ డే సందర్భంగా శాలువతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా జిల్లా కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ పాపయ్య గారి కృష్ణారెడ్డి, కొత్తకోట మాజీ ఉపసర్పంచ్ బోయజ్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.




## ఘనంగా వెంకట రాజిరెడ్డి జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన బాల్య స్నేహితులు

సిద్దిపేట, ఆగస్టు 17 (నమస్తే ఉదయం) సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట్ట గ్రామంలో చల్లారం వెంకట రాజిరెడ్డి జన్మదిన వేడుకలు క్రైమ్ మిర్రర్ దినపత్రిక విలేఖరి పంతం వెంకటేశ్వర్లు, ఎండి రజాక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గత 25 సంవత్సరాల క్రితం ఓకే పాఠశాలలో విద్యను అభ్యసించి వేరు వేరు ప్రాంతాలలో విధులు నిర్వహిస్తూ వెంకట్ రాజిరెడ్డి జన్మదినం సందర్భంగా వారు చదువుకున్న పాఠశాలలో బాల్య మిత్రులందరికీ కేక్ కట్ చేసి, శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని ఆ భగవంతుని వేడుకున్నారు. జన్మదినం సందర్భంగా బాల్య మిత్రులందరము కలవడం ఎంతో ఆనందదాయకంగా ఉందని అన్నారు. వేరువేరు ప్రాంతాలలో ఉన్న కనీసం సంవత్సరానికి ఒకసారి అందరూ కలిసి సాధక బాధకాలు, కష్టసుఖాలు తెలుసుకోవచ్చునని అన్నారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా మిత్రులందరికీ వారికి సహాయపడవచ్చు అని అన్నారు. గతంలో అనారోగ్య కారణంగా ఒక మిత్రుడు పరమపదిస్తే పదవ తరగతి చదువుకున్న వారందరూ స్పందించి అతని కుటుంబ సభ్యులకు ఆదుకునే ప్రయత్నం చేసామని అన్నారు. ఈ పుట్టినరోజు వేడుకలో సురేందర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, రవీందర్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



కేంద్ర మంత్రి జీ కిషన్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందచేస్తున్న టాసా అధ్యక్షుడు డాక్టర్ కె పవన్ చంద్రారెడ్డి

## వ్యవసాయ విశ్వవిద్యాలయం అధ్యాపకులకు రావాల్సిన బకాయిలను విడుదల చేయించండి

బుద్వేల్, ఆగస్టు 17 (నమస్తే ఉదయం) : విశ్వవిద్యాలయ అధ్యాపకులకు 2016 నుంచి రావాల్సిన యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ బకాయిలను విడుదల చేయించాలని తెలంగాణ వ్యవసాయ శాస్త్రవేత్తల సంఘం (టాసా) అధ్యక్షుడు డాక్టర్ కె పవన్ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి ని ఆయన నివాసంలో కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టాసా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డాక్టర్ కె పవన్ చంద్రారెడ్డి, డాక్టర్ సల్లా సౌజన్య లు మాట్లాడుతూ, వ్యవసాయ విశ్వవిద్యాలయం అధ్యాపకులకు రావాల్సిన 17. 13 కోట్ల బకాయిలు 2016 నుంచి విడుదల కాకపోవడం బాధాకరమన్నారు. ఈ బకాయిలు విడుదల చేస్తే అధ్యాపకులకు, పదవీ విరమణ పొందిన వారికి మేలు కలుగుతుందన్నారు. కేంద్ర ఆర్థికశాఖ మ ంత్రి నిర్మలా సీతారామన్ దృష్టికి తమ సమస్యను తీసుకువెళ్లి నిధులను విడుదల చేయించాలని కోరారు. స్పందించిన కేంద్ర మంత్రి జి.కిషన్రెడ్డి మాట్లాడుతూ, త్వరలోనే కేంద్ధ ఆర్థిక శాఖ మం త్రి నిర్మలా సీతారామన్ దృష్టికి వ్యవసాయ విశ్వవిద్యాలయం అధ్యాపకుల యూజీసీ బకాయిల అంశాన్ని తీసుకువెళ్లి న్యాయం చేస్తానన్నారు. కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి ని కలసిన వారిలో టాసా ఉపాధ్యక్షులు డాక్టర్ జె కమలాకర్, సంయుక్త కార్యదర్శి డాక్టర్ పి.రమేష్, కోశాదికారి డాక్టర్ ప్రశాంత్ లు ఉన్నారు.

## తాను ఉండగానే ఇతర మహిళను పెళ్లి చేసుకున్నాడు

### భర్త పై భార్య పోలీసులకు ఫిర్యాదు

బుద్వేల్, ఆగస్టు 17 (నమస్తే ఉదయం): తన భర్త తాను ఉండగానే ఇతర అమ్మాయిలతో కలసి తిరుగుతున్నాడని, మరో మహిళను పెళ్లి చేసుకున్నాడని ఓ మహిళ ఆదివారం అత్తాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఆమె భర్తపై పలు సెక్షన్ ల క్రింద కేసులు నమోదు చేశారు. వివరాలు ఈ విదంగా ఉన్నాయి. అత్తాపూర్ సిక్ చావుని, అశా సింగ్ బాగ్ లో ఉంటున్న ఇఎన్ రవి కుమార్ అలియాస్ రఫీ తనను 2017లో వివాహం చేసుకున్నాడని మహ్మద్ తబస్సుమ్ అనే మహిళ అత్తాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. రవి కుమార్ మాయ మాటలు నమ్మి తాను మతం మార్చుకుని మరీ ఆర్య సమాజ్ లో వివాహం చేసుకున్నానన్నారు. ఆ తర్వాత ముస్లీం మతం లోకి మారానని చెప్పిన రవికుమార్ అలియాస్ రఫీ మరో మహిళతో వివాహం చేసుకున్నాడన్నారు. తనతో వివాహ సమయంలో వయస్సు కూడా తక్కువ చెప్పాడన్నారు. . తనకు పెళ్లి సమయంలో పెట్టిన బంగారం వాడుకున్నాడని, ఏమన్నా ఆడిగితే చంపుతానని బెదిరిస్తున్నాడని తెలిపింది. తబస్సుమ్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఇ ఎన్ రవి కుమార్ అలియాస్ రఫీ వాడుకున్నాడని, ఏమన్నా అడిగితే చంపుతానని బెదిరిస్తున్నాడని తెలిపింది. తబస్సుమ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఇ ఎన్ రవి కుమార్ అలియాస్ రఫీ పలు సెక్షన్ల క్రింద కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తన భర్త వేదిస్తున్నాడని తబస్సుమ్ అనే మహిళ ఫిర్యాదు చేసింది నిజమే అత్తాపూర్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రావు

తన భర్త ఇ.ఎన్ రవి కుమార్ అలియాస్ రఫీ తనను వేదిస్తున్నాడని, ఇతర మహిళల వెంట తిరుగుతున్నాడని తబస్సుమ్ అనే మహిళ అత్తాపూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిందని ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రావు తెలిపారు. ఆమె ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేయడం జరిగిం దన్నారు. కేసు విచారణ లో ఉందన్నారు.



ప్రణవ భక్త సమాజం భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న కొలన్ జైపాల్ రెడ్డి

## ప్రణవభక్త సమాజం నూతన భవనానికి భూమి పూజ

బుద్వేల్, ఆగస్టు 17 (నమస్తే ఉదయం) హైదర్‌రీడ లో ప్రణవ భక్త సమాజం నూతన భవన నిర్మాణానికి ఆదివారం భూమి పూజలు నిర్వహించారు. పండితుల వేధ మంత్రోచ్ఛరణల మధ్య భూమి పూజ కార్యక్రమం జరిగింది. భవన నిర్మాణ దాత కొలన్ జైపాల్ రెడ్డి దంపుతులు భూమి పూజలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రణవ భక్త సమాజం అధ్యక్షులు మోండ్ర నర్సింహ్మా, ప్రధాన కార్యదర్శి పుస్తకాల అశోక్, కార్యదర్శి కొండమీది హరినాథ్, వివిధ రాజీకీయ పార్టీల నాయకులు ఎన్ మల్లారెడ్డి, ఎం.కొమురయ్య, కొలన్ సుభాష్రెడ్డి, మ్యాడం రామేశ్వర్రావు, పెంటారెడ్డి, నల్లింగ్ రమేశ్, షాబాద విజయకుమార్, జయానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సంవత్సరాల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

బుద్వేల్, ఆగస్టు 17 (నమస్తే ఉదయం) : బుద్వేల్ కనకతీగల ఇంటర్నేషనల్ హై స్కూల్ (గేట్ వే ఇంటర్నేషనల్ హై స్కూల్) లో 2002-2003 విద్యా సంవత్సరం లో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం రాజేంద్రనగర్ లో సమావేశమైనారు. 22 సంవత్సరాల తర్వాత కలసి చదువుకున్న మిత్రులందరు ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. చిన్ననాటి చేసిన చిలిపి చేష్టలను గుర్తు చేసుకుని కడుపుబ్బ నవ్వుకున్నారు. ఏ కష్టమొచ్చిన ఒకరికొకరు కలసి మెలసి ఉండాలని తీర్మాణం చేసుకున్నారు. సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కోరని మహేశ్, ఈరంకి విక్రమ్ గౌడ్, సతీష్ కుమార్, కాందాల శ్రీకాంత్ రెడ్డి సది భానురెడ్డి, ఎడ్ల వినేష్ కుమార్, కాందాల కుశల్ రెడ్డి , ప్రతిభ, శ్వేత (శ్రావణి), అర్చన, భాను ప్రసాద్, వివేక్, బాలాజీ, సాల్మన్ రాజ్, సాల్మన్, వినయ్ బాబు, రాజీవ్ రంజన్ తదితరులు పాల్గొన్నారు.



నూతన వధూవరులు

## డాక్టర్ సాయిప్రజ్వల్ రెడ్డి, డాక్టర్ శ్వేతా రెడ్డిలను ఆశీర్వదించిన నాయకులు

కొత్తకోట, ఆగస్టు 17(నమస్తే ఉదయం)వనపర్తి జిల్లా దొడగుంట్ల పల్లి గ్రామ కొత్త కాపు సుజాత కొత్త కాపు పరమేశ్వర్ రెడ్డి దంపతుల కుమారుడు డాక్టర్ సాయిప్రజ్వల్ రెడ్డి వివాహం డాక్టర్ శ్వేతా రెడ్డి తో జరిగింది. ఆదివారం హైదరాబాద్ వింజ పూర్ క్రాస్ రోడ్ వి యన్ ఆర్ కన్వెన్షన్ హాల్లో జరిగిన ఈ వివాహ వేడుకల్లో సీనియర్ నాయకులు మూలమల్ల భీమ్ రెడ్డి , అయ్యగారి ప్రభాకర్ రెడ్డి కొత్త కాపు శివారెడ్డి ,బి శ్రీశైలం, వనపర్తి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాశెట్టి శ్రీనివాసులు,మాజీ కౌన్సిలర్ సబి రెడ్డి వెంకట్ రెడ్డి , న్యాయవాది రామన్న గారి వెంకట్ రెడ్డి లు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు.



గోపిక వేషాదరణలో బాలికతో నాయకులు

## రామకృష్ణాపురం గ్రామంలో ఘనంగా గోకులాష్టమి వేడుకలు

కొత్తకోట, ఆగస్టు 17(నమస్తే ఉదయం) కొత్తకోట మండలం రామకృష్ణాపురం గ్రామంలో శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా వేడుకలు యాదవ సోదరులు, నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆదివారం గ్రామంలో ఆనవాయితీగా నిర్వహించే ఉట్లు కొట్టే కార్యక్రమం సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ వేడుకల్లో గ్రామ బి ఆర్ ఎస్ అధ్యక్షులు మూలమల్ల యుగంధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు శివరాములు తదితరులు పాల్గొన్నారు.



శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో ఉట్లు కొడుతున్న యాదవ సోదరులు

# చాప కిందా నీరులా విస్తరిస్తున్న గంజాయి దందా

## గంజాయి మత్తులో యువత
## జిల్లా కేంద్రంగా గంజాయి దందా?
## విచ్చలవిడిగా గంజాయి తాగడం, మద్యపానం?
## జల్సాలు, ఈజీ మనీ కోసం నేరాల బాట?
## పోలీసులు అదుపులో యువకులు

గద్వాల ప్రతినిధి,ఆగస్టు 17(నమస్తే ఉదయం) జోగులాంబ గద్వాల జిల్లాలో చాపకింద నీరులా గంజాయి దందా విస్తరిస్తోంది. పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా యువత, కళాశాలల విద్యార్థులే లక్ష్యంగా దందా సాగుతోంది. జిల్లా కేంద్రంలో గంజాయి సరఫరా యథేచ్ఛగా కొనసాగుతుండగా, బానిసైన యువత భవిష్యత్‌ను అంధకారమవుతోంది. జిల్లా కేంద్రంతోపాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో గంజాయి అడ్డాలు ఏర్పాటైనప్పటికీ నిఘా వ్యవస్థ పట్టీపట్టనట్లు వ్యవహరిస్తుండటం విమర్శలకు దారి తీస్తోంది. పక్కా సమాచారంతో అధికారులు దాడులు జరుపుతున్నప్పటికీ వారి కళ్ళుగప్పి గంజాయి సరఫరాకు అనేక మార్గాలను అన్వేషిస్తున్నారు. ఓ వైపు తెలంగాణ ప్రభుత్వం గంజాయిని నామరూపాలు లేకుండా చేయాలని ఆదేశించినప్పటికీ జిల్లాలో జోరుగా విక్రయాలు సాగుతుండటం ఆందోళనకు గురి చేస్తోంది.

### గంజాయి మత్తులో యువత

గంజాయి మత్తు జోగులాంబ గద్వాల జిల్లాకు సైతం పాకింది. పెద్ద పెద్ద పట్టణాలకు పరిమితమైన గంజాయి వాడకం, గ్రామీణ ప్రాంతాల్లోకి విస్తరిస్తోంది. యుక్త వయసులో విద్యాబుద్ధులు నేర్చుకుని, ఉన్నత విద్య, ఉద్యోగాలు సాధించాల్సిన యువత గంజాయికి అలవాటు పడి తమ బంగారు భవితను చేజేతులా నాశనం చేసుకుంటున్నారు. కుటుంబానికి, గ్రామానికి మంచి పేరు తెస్తాడని తల్లిదండ్రులు కలలు కంటుంటే, వీరు మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. నాడు పట్టణాలకే పరిమితమైన గంజాయి భూతం నేడు గ్రామాలకు పాకింది. యువత మత్తు పదార్థాలకు అలవాటు పడుతూ చోరీలకు పాల్పడుతూ, ఇతరుల పై దాడులు చేస్తూ ప్రమాదాలకు పాల్పడడం, ప్రేమ వ్యవహారాలు తదితర కారణాలే కాకుండా తల్లిదండ్రులను డబ్బులు అడగడం ఇవ్వకపోతే దాడులు చేస్తున్నారని ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.రాత్రివేళల్లో నిర్మానుష్య ప్రాంతాల్లోకి ఒంటరిగా వెళ్లాలంటేనే ప్రజలు జడుసుకునే పరిస్థితులు నెలకొన్నాయి.

### యువతే లక్ష్యంగా...

జిల్లా కేంద్రంలో కొన్ని కాలనీలతో పాటు పరిసర, గ్రామాల శివారులో యువత గంజాయి బారిన పడినట్లు తెలుస్తోంది. యువత సిగరెట్ లోని తంబాకును దులిపేసి దాని స్థానంలో గంజాయిని నింపుకొని దమ్ము లాగిస్తూ హుక్కా తరహాలో పీల్చడం యువకులకు అలవాటు



అయ్యింది. మత్తుకు అలవాటు పడిపోయిన యువకులు నేరాలకు అలవాటు పడిపోతున్నారు. గ్రామాలలో ఉన్న గుట్టలను, అడ్డాగా చేసుకొని గంజాయి వ్యాపారానికి దిగారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. యువకులే మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు కూడా తెలుస్తోంది

### పక్కా రాష్ట్రాల నుంచి గంజాయి సరఫరా?

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రం ఇప్పుడిప్పుడే అభివృద్ధి పథంలో పయణిస్తోంది. విద్యా, వైద్య, వ్యాపార రంగాలలో దూసుకెళ్తున్న జోగులాంబ గద్వాల జిల్లాకు అటు ఎపి, ఇటు కర్ణాటక రాష్ట్రాలు ఉన్నాయి. రోడ్డు, రైలు మార్గాన గంజాయి రవాణ అవుతోందా అనేది ప్రశ్నగా మారింది. ఏజెంట్లు ప్యాకెట్ల రూపంలోకి మార్చి వివిధ ప్రాంతాల్లోని యువత, విద్యార్థులకు సరఫరా చేస్తున్నారని ఆరోపణలు వచ్చాయి.

### ఇటీవల చోటు చేసుకున్న సంఘటనలు.

గద్వాల పట్టణంలో పోలీసులు గంజాయి స్వాధీనం చేసుకోవడం కలకలం రేపుతోంది. గత కొన్ని నెలల క్రితం గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి ని గద్వాల టౌన్ పోలీసులు అరెస్టు చేశారు.

ఇటీవల గద్వాల రైల్వే స్టేషన్ లో గంజాయి తీసుకునే యువకులు మత్తులో జరిగిన గొడవతో ఘటన వెలుగులోకి వచ్చింది. పోలీసులకు సమాచారం రావడంతో వారిని అదుపులోకి తీసుకున్నారు

వారి నుంచి పావుకేజీ గంజాయితో పాటు గంజాయి ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ క్రమంలో గద్వాల టౌన్ కు చెందిన యువకులను, గోనుపాడు గ్రామానికి చెందిన యువకులను అదుపులోకి తీసుకుని టెస్ట్ కు చేయగా పాజిటివ్ రిజల్ట్ వచ్చినట్లు తెలిసింది. గంజాయి ఎక్కడ నుంచి సరఫరా చేస్తున్నారు? అనదన కోణంలో పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నట్లు వినికిడి.

### గోనుపాడు కేంద్రంగా??

జిల్లా కేంద్రం సమీపంలో గోనుపాడు కేంద్రంగా గంజాయి సరఫరా అవుతోందా? లేదా మరేఇతర గ్రామాలను కేంద్రంగా చేసుకుని గంజాయి రవాణ జరుగుతోందా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. గోనుపాడు గ్రామ యువత గంజాయికి బానిసైనట్లు స్వయంగా గ్రామస్తులు పోలీసుల దృష్టికి తీసుకెళ్లిన పోలీసుల తేలిక తీసుకోవడంతో యువత గంజాయి బారిన పడినట్లు గ్రామస్తులు ఆరోపించారు. మూడు రోజుల క్రితం గోనుపాడు కు చెందిన పదుల సంఖ్యలో యువకులను పోలీసులు అదుపులోకి టెస్టులు నిర్వహించినట్లు గ్రామస్తులు తెలిపారు. జిల్లా కేంద్రంలో కొందరు ఆకతాయిల ఆగడాలు ఎక్కువైనట్లు, గంజాయి మత్తులోనే ఆకతాయిలు రెచ్చిపోతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా చింతలపేట, పాత, కొత్త హౌసింగ్ బోర్డ్ లు, వేణు కాలనీలతో పాటు పలు కాలనీలలో గంజాయి బ్యాచ్ గుట్టుగా రహస్య ప్రదేశాలలో వీటిని క్రయ విక్రయాలు సాగిస్తున్నాట్లు పుకార్లు వినపడుతున్నాయి.

### రాయచూరు నుంచి అక్రమంగా రవాణా?

గంజాయిని జిల్లాకు సమీపంలోని రాయచూర్ నుంచి అక్రమంగా జిల్లాకు సరఫరా చేస్తూ యువతకు చిన్నపాటి ప్యాకెట్లలో గంజాయిని నింపి రూ.500-1000 వరకు వాటిని గుట్టుగా అమ్ముతూ, ఎండు పొగాకును సిగరెట్లలో అమర్చి అక్రమార్జనకు పాల్పడుతూ యువతను పెడదోవ పట్టిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. మత్తుకు బానిసైన యువత వారి భవిష్యత్తుపై దృష్టి సారించకపోవడంతో యువత తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చెందుతున్నారు.

### మే నెలలో పట్టుబడిన గంజాయి విక్రేత

ఏడాది మే 14న జిల్లా కేంద్రంలోని కుంట వీధికి చెందిన బషీర్ కొంతకాలంగా జిల్లాలో గంజాయిని విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. గద్వాల వ్యవసాయ మార్కెట్ యార్డ్ సమీపంలో యువతకు గంజాయి అమ్ముతూ అనుమానాస్పదంగా తిరుగుతున్నడంతో బషీర్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని 680 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకొని విచారించారు.హైదరాబాద్ లోని దూల్ పేట్ నుంచి గంజాయిని తీసుకువచ్చి గద్వాలలోని యువతకు అంటగడుతున్నట్లు పోలీసులు విచారణలో తేలింది.

### తల్లిదండ్రులదే బాధ్యత... కదలికల పై దృష్టి పెట్టాలి..లి
### వై.మోగిలయ్య, గద్వాల డీఎస్పీ

పిల్లల కదలికలను తల్లిదండ్రులు గమనించాల్సిన అవసరం ఉంది. ఒకసారి వ్యసనాల బారిన పడితే వాటి నుంచి తప్పించుకునేందుకు శ్రమించాల్సి వస్తుంది. ఒత్తిడి కారణంగానో, ఒంటరితనం భావనతో కొందరు, చెడు స్నేహాలతో మరికొందరు, ఈ ఊబిలోకి దిగుతున్నారు. ఒక్కసారి మద్యం, గంజాయి తాగితే, మనసుకు దాని పట్ల ఆకర్షణ పెరిగిపోయి. మానసిక సంఘర్షణకు లోనవుతుంటారు. మెదడును ఉత్తేజపరిచే మద్యం గంజాయి క్రమంగా దానికి బానిసను చేస్తుంది. తర్వాత మెదడు చురుకుదనం కోల్పోతుంది. మానసిక పరిస్థితి ఆందోళనకరంగా మారుతుంది.

# చిన్నారి సాత్వికను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్

## కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్



శంషాబాద్, ఆగస్టు 17(నమస్తే ఉదయం) తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ వివిధ శుభకార్యాలకు హాజరయ్యారు. ఆదివారం శంషాబాద్ మండలం బహదూర్ గూడ లోని పద్మావతి ఫంక్షన్ హాల్ లో జరిగిన మంచాల వాసు ప్రసాద్ , మనస్వి పుత్రిక చిన్నారి సాత్విక ప్రథమజన్మదిన వేడుకలకు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జల్లపల్లి నరేందర్, శంషాబాద్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం శేఖర్ యాదవ్ , స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# రైతు భీమా... కొండంత భీమా

## భీమా పథకం క్రింద 1,27,418 మంది రైతులు నమోదు
## రైతు కుటుంబాలకు ఆర్థిక ఆసరా
## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ, ఆగష్టు 17 (నమస్తే ఉదయం): రైతు అకాల మరణం సంభవించినప్పుడు రైతుబీమా పథకం ద్వారా ప్రభుత్వం రైతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు. సహజ లేదా ప్రమాదవశాత్తు మరణాలకు జీవిత బీమా కవరేజీని అందించడం ద్వారా మరణించిన రైతుల కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడం ఈ పథకం ప్రధాన లక్ష్యమని, ఏకారణంతోనైనా రైతు చనిపోతే, నామినీకి ఎల్ఐసీ నుంచి 10 రోజుల్లోగా 5 లక్షల బీమా పరిహారాన్ని ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఒక్కో రైతు కోసం ప్రభుత్వ మే 2,271 రూపాయలను ప్రీమియంగా చెల్లించి, 5 లక్షల రూపాయలను బీమాగాఅందిస్తోందన్నారు.జనగామ జిల్లాలో 198072 మంది రైతులు పాసుపుస్తకాలు కలిగివున్నారని, రైతుభీమా పథకం క్రింద 127418 మంది రైతులు రిజిస్టర్ అయ్యారని కలెక్టర్ పేర్కొన్నారు. కొత్తగా 7,240 మంది రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు రాగా.. అందులో 4194 మంది రైతుభీమా క్రింద నమోదు చేసుకున్నారని...ఇది వరకు భీమా కోసం నమోదు చేసుకున్న రైతులుకు 91.08% రెన్యూవల్ కూడా జరిగిందన్నారు.18 ఏళ్ళ నుంచి 59 ఏళ్ళలోపు వయసు ఉన్న రైతులందరు ఈ పథకానికి అర్హులని, ఆధార్ కార్డుపై నమోదైన పుట్టిన తేదీని ప్రామాణికంగా తీసుకుంటారన్నారు. ప్రతీ ఏడాది కూడా ఆగస్టు 15 నే ప్రామాణికంగా తీసుకుని పేర్లను నమోదు చేసుకుంటారని, పట్టాదారు పాస్ పుస్తకాలున్న ప్రతి రైతుకు రైతు బీమా పథకం వర్తిస్తుందన్నారు. ఎకరం భూమి ఉన్న రైతు నుంచి వంద ఎకరాలున్న రైతుకు కూడా ఒకే రకమైన బీమా వర్తిస్తుందన్నారు. ఇప్పటికే ఈ పథకంలో నమోదైనవారు నూతనంగా నమోదు చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు. జిల్లా లో రైతు భీమా కింద అర్హులుగా నమోదు చేసుకునేందుకు గడువు ముగిసిందని, జూన్ 5వ తేదీ వరకు పట్టాదారు పాసుపుస్తకాలు పొందినవారిని అర్హులుగా పరిగనించారన్నారు. సీసీఎల్ఏ(భూ భారతి) లో లేని భూములున్న రైతులకు బీమా వర్తింపు ఉండదని తాజా సర్క్యులర్‌లో స్పష్టం చేశారు.ఏఈవోల వద్ద ఆయా గ్రామాల జాబితాలు ఉంటాయని, అయితే పేరు నమోదు చేసుకునే రైతు స్థానికంగా ఉండాలన్నారు . పట్టాదారు పాసుపుస్తకం, బ్యాంకు ఖాతా, రైతుతోపాటు నామినీ ఆధార్‌కార్డుల నకలు ప్రతులను, నామినీ నమోదు పత్రాన్ని పూరించి ఏఈవోలకు ఇవ్వాలని, చట్టపరమైన వారసత్వం కలిగినవారు నామినీగా ఉండాలన్నారు.లింగాలఘనపూర్ మండలం నెల్లుట్ల గ్రామానికి చెందిన కన్నేబోయిన ప్రభాకర్ అనే రైతు గుండె నొప్పి తో 19.సెప్టెంబర్.2024 న మృతి చెందగా... నామినీ అయిన రైతు భార్య సరిత కి 5 లక్షల రూపాయల భీమా వారి అకౌంట్ లోకి జమ అయ్యింది.ఈ డబ్బు వారి కుటుంబానికి ఎంతో ఆసరా అయ్యిందని...వ్యవసాయం మీద ఆధార పడి జీవిస్తున్న తమకి ఎంతో అండగా ఈరోజు భీమా ఉపయోగ పడిందన్నారు.నర్మెట్ట మండలం వెల్దండ గ్రామానికి చెందిన దొండకాయల నరసింహులు అనే రైతు 30%ఎ%ఆగష్టు 2024 న మృతి చెందగా నామినీ అయిన అతని భార్య దొండకాయల కవిత బ్యాంకు ఖాతా లోకి 24 సెప్టెంబర్ 2024 న 5 లక్షల రూపాయల భీమా వారి అకౌంట్ లోకి జమ అయ్యింది.ఈ భీమా సొమ్ము వారి ఇంటి ఖర్చు లకు,అలాగే మళ్ళీ వ్యవసాయం కోసంచాలాఉ పయోగపడిందన్నారు.



# రెడ్డి సామాజిక వర్గంలో 90% పేదవారే ఉన్నారు

## ఈడబ్ల్యూఎస్ కమిషన్, కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి
## జంతర్ మంతర్ వద్ద ధర్నాకు బయలుదేరిన చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి

కూకట్‌పల్లి, ఆగస్టు 17 (నమస్తే ఉదయం)రెడ్డి జాగృతి వ్యవస్థాపక అధ్యక్షుడు బుట్టె%శీ%గారి మాధవరెడ్డి ఆధ్వర్యంలో డిల్లీలోనీ జంతర్ మంతర్ వద్ద తలపెట్టిన 36 గంటల ధర్నా కార్యక్రమానికి పాపిరెడ్డి నగర్ రెడ్డి సంక్షేమ సంఘం నుండి పెద్ద సంఖ్యలో డిల్లీకి బయలుదేరారు. ఈ సందర్భంగా రెడ్డి జాగృతి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ రెడ్డి సామాజిక వర్గంలో ఉన్న వారిలో 90% పెదవారే ఉన్నారని, వారి కోసం రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, అదేవిధంగా ఈడబ్ల్యూఎస్ కమిషన్ జాతీయ స్థాయిలో ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో చర్ల రామకృష్ణా రెడ్డి, ఏసిరెడ్డి భూపాల్ రెడ్డి, గడ్డం రాజేశ్వర్ రెడ్డి, దొడ్ల రామిరెడ్డి, గంగుల రాజి రెడ్డి, కార్ల తిరుపతి రెడ్డి, ఈరెడ్డి దేవేందర్ రెడ్డి, తడికల రాజి రెడ్డి, డాకురి అక్కిరెడ్డి, ఏసిరెడ్డి శేఖర్ రెడ్డి, బేతెల్లి ఎల్లా రెడ్డి, జగన్ మోహన్ రెడ్డి, రామిరెడ్డి, కమలాకర్ రెడ్డి, యాకుబ్ రెడ్డి పాల్గొన్నారు.



# గణేష్ మండపానికి కర్ర పూజ నిర్వహించిన జనంపల్లి పురేందర్ రెడ్డి

కూకట్‌పల్లి, ఆగస్టు 17 (నమస్తే ఉదయం)శేరిలింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ డివిజన్ రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాలనీలో వినాయక చవితి ఉత్సాహాల గురించి 27 వినాయక మండపాలకు ఆదివారం కర్ర పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి, కమిటీ సభ్యులు ఎస్ శ్రీధర్ రావు, శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వరరావు, జలంధర్ రెడ్డి, గణేష్, యూత్ కమిటీ సభ్యులు భార్గవ్, అశ్విత్, నందు, రిత్విక్ సాయి తదితరులు పాల్గొన్నారు.




చేర్యాల రెవిన్యూ డివిజన్ సాధన జేఏసీ కన్వీనర్ డాక్టర్ పరమేశ్వర్

# సెప్టెంబర్ 17న ఊరురా వాడ వాడల ముకుమ్మడి నిరాహార దీక్షలు

## రెవెన్యూ డివిజన్ సాధనే లక్ష్యంగా జేఏసీ అడుగు
## జేఏసీ చైర్మన్ డాక్టర్ పరమేశ్వర్


జనగామ, ఆగష్టు 17 (నమస్తే ఉదయం,) : సెప్టెంబర్ 17 అనేది తెలంగాణ ప్రాంతానికి, ప్రజానీకానికి చరిత్రత్మకమైన దినం ఆ రోజున డివిజన్ ఉద్యమంలో భాగంగా జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని మరింత తీవ్రతరం చేయడానికి ఉద్యమ స్ఫూర్తిని గ్రామీణ స్థాయిలో బలోపేతం చేయడం కు కోసం సెప్టెంబర్ 17వ రోజున చేర్యాల ప్రాంత పరిధిలోని అన్ని గ్రామాలలో ఊరురా-వాడవాడలా ఉదయం 10గంటల నుండి 2గంటల వరకు జరిగే ముకుమ్మడి రిలే నిరాహార దీక్షలు చేయడానికి ప్రజలు ముందుకు వచ్చి విజయవంతం చేయాలని జేఏసీ చైర్మన్ డా. రామగల్ల పరమేశ్వర్ పిలుపునిచ్చారు. ఈ జేఏసీ ఇచ్చిన పిలుపులో చేర్యాల ఉనికి అస్తిత్వం ఆత్మ గౌరవం కోసం జరిగే పోరాటంలో యువకులు మరింత క్రియాశీలక మైనటువంటి పాత్ర పోషించి ఈ ప్రాంత ఆత్మగౌరవానికి, పూర్వ వైభవాన్ని సాధించడానికి యువకులు, విద్యావంతులు, మేధావులు నిరార దీక్షలకు ప్రజలను సమయత్తం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జేఏసీ అందె అశోక్, అందె బీరయ్య, బుట్టి సత్యనారాయణ, గడిపే బాలనర్సయ్య, పోలోజు వెంకటాద్రి, కూడిక్యాల బాల్ మోహన్, నంగి కనకయ్య, బూరుగు సత్తయ్య, మల్లం అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జలమండలి డైరెక్టర్ మంద అమరేందర్ రెడ్డి కుమారుడు వివాహం


నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి సబితా రెడ్డి


నూతన వధూవరులకు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న జలమండలి ఎండి అశోక్ రెడ్డి


నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్


వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కాలే వెంకటేష్

### నూతన వధూవరులు ఆదర్శ రెడ్డి, సౌమ్య రెడ్డి లను ఆశీర్వదించిన జలమండలి ఎండి అశోక్ రెడ్డి, మంత్రి పొన్నం, మాజీ మంత్రులు సబితారెడ్డి, తలసాని , ఎమ్మెల్యే కాలే వెంకటేష్, ప్రముఖులు

శంషాబాద్, ఆగస్టు 17(నమస్తే ఉదయం) జలమండలి డైరెక్టర్ మంద అమరేందర్ రెడ్డి, మాలతి దంపతుల ద్వితీయ కుమారుడు ఆదర్శ రెడ్డి వివాహం సౌమ్య రెడ్డి తో ఘనంగా జరిగింది. ఆదివారం శంషాబాద్ లోని విస్టా కన్వెన్షన్ సెంటర్లో జరిగిన ఈ వివాహ వేడుకల్లో జలమండలి ఎండి అశోక్ రెడ్డి, ఈడీ మయాంక్ మిట్టల్, మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ మంత్రులు పి సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యే కాలే వెంకటేష్, డైరెక్టర్లు వి ఎల్ ప్రవీణ్ కుమార్, టెక్నికల్ డైరెక్టర్ సుదర్శన్, మాజీ డైరెక్టర్ విజయ్ కుమార్ రెడ్డి,పర్సనల్ డైరెక్టర్ మహమ్మద్ అబ్దుల్ ఖాదర్, , సీజీఎంలు టీవీ శ్రీధర్, ప్రభు, నారాయణ, సుజాత, చంద్రజ్యోతి , జిఎంలు, మాజీ డైరెక్టర్లు, సీజీఎంలు, అధికారులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.


వరుడు ఆదర్శ్ రెడ్డిని ఆశీర్వదిస్తున్న మాజీ మంత్రి తలసాని


నూతన వధూవరులకు పుష్పగుచ్చమంద చేసి శుభాకాంక్షలు తెలుపుతున్న జలమండలి ఈడి మయాంక్ మిట్టల్



# పెద్ద తాండలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు





మల్దకల్ , ఆగస్టు 17(నమస్తే ఉదయం) జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని పెద్ద తాండ గ్రామపంచాయతీ నందు శ్రీకృష్ణ జన్మా ష్టమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు , శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకకు తెలంగాణ రాష్ట్ర ఎస్టీ రైతు సంఘం నెంబర్ మాజీ ఎమ్మెల్సీ రాములు పాల్గొన్నారు ఈ సందర్భంగా పెద్ద తాండ గ్రామపంచాయతీ నందు ఏర్పాటుచేసిన శ్రీ కృష్ణ ప్రతిమను ఊరేగింపు ఏర్పాటుచేశారు ఊరేగింపు కార్యక్రమంలో పెద్ద తాండ్ర గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ తాన్యానాయక్ ఎంపీడీవో జయరాంనాయక్ కలిసి తెలంగాణ రాష్ట్ర ఎస్టి కమిషన్ రైతు సంఘం నెంబర్ ఎమ్మెల్సీ రాములుకి సన్మానం చేశారు. ఎమ్మెల్సీ రాములు శ్రీకృష్ణ ప్రతిమకు పూజ చేశారు శ్రీకృష్ణ జన్మాష్టమి ప్రాముఖ్యత ఏమిటంటే శ్రీకృష్ణుని పుట్టినరోజుగా జరుపుకుంటారు ఎవరైతే నిజమైన హృదయంతో దేవుని నామాన్ని జపిస్తారో దేవుడు వారి కష్టాలన్నిటిని తొలగిస్తాడని ఎల్లప్పుడూ వారిపై తన అనంతమైన ఆశీర్వాదాలును ఉంచుతాడని చెబుతారు భగవంతుడిని ప్రసన్నం చేసుకోవడానికి అతన్ని అందంగా అలంకరించి ఉయ్యాల మీద ఊరేగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎస్టి రైతు కమిషన్ నెంబర్ మాజీఎమ్మెల్సీ రాములు .పెద్దతండా గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ తాన్యానాయక్ ఎంపీడీవో జయరాం నాయక్ శ్రీకృష్ణుని భక్తులు గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ వెంకటేశ్వర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వాకింగ్ వారియర్స్

కొత్తకోట, ఆగస్టు 17 (నమస్తే ఉదయం) కొత్తకోట పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మధనాపురం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మూలమల్ల వెంకటేశ్వర రెడ్డి జన్మదిన వేడుకలు జరిగాయి. వెంకటేశ్వర్ రెడ్డి జన్మదిన సందర్భంగా వాకింగ్ వారియర్స్ గ్రూప్ సభ్యులు శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వాకింగ్ గ్రూప్ సభ్యులు నాటెల్లి నాగేష్ యాదవ్ , జనుంపల్లి సుభాష్ , పోలీస్ వెంకటస్వామి , గుడిబండ ఓబుల్ రెడ్డి , కొత్తూర్ శ్రీనివాస్ రెడ్డి , బొమ్మిరెడ్డి నవీన్ రెడ్డి , గుర్రం నర్సయ్య , భీమ కిశోర్ తదితరులు పాల్గొన్నారు.






# సీఎం రేవంత్ రెడ్డి రేవంత్‌కి బి.సిల పట్ల చిత్తశుద్ధి ఉంది

### రాష్ట్ర గ్రంధాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్

హైదరాబాద్, ఆగస్టు 17(నమస్తే ఉదయం)రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అట్టడుగు వర్గాల పట్ల చిత్తశుద్ధి ఉందని రాష్ట్ర గ్రంధాలయ పరిషత్ చైర్మన్ డా. రియాజ్ అన్నారు. ఆదివారం. బిసి ముస్లిం 14 కింది స్థాయి కులాల రిజర్వేషన్ పైసదస్సు ముస్లిం కమ్యూనిటి హాల్, ములుగు రోడ్, హన్మకొండ లో ఆదివారం ఉదయం రాజహమ్మద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఒక్క ముస్లింల కింది స్థాయి కులా ల బిసిల పట్లే కాదు, అన్ని బిసి కులాల పట్ల ప్రత్యేక ఆలోచనలు,విధానాలు ఉన్నాయయన అన్నారు.. అన్నివెనుక బడిన కులాల వారు సంఘటిత శక్తిగా, ఐక్యంగా ఎదగాలని సీఎం రేవంత్ రెడ్డి కోరుకుంటున్నారన్నారు. ఈ సమావేశంలో వివిధ బి. సి సంఘాల నాయకులు, కార్యనిర్వాహకులు పాల్గొని ప్రసంగించారు.



# వివాహ వేడుకకు హాజరైన యువ నాయకులు బండ్ల సాయి సాకిత్ రెడ్డి

గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 17(నమస్తే ఉదయం) హైదరాబాద్ పట్టణంలో తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జేకిడి శివ చరణ్ రెడ్డి వివాహ వేడుకకు గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తనయుడు యువ నాయకుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు చిట్టెం పురుషోత్తం రెడ్డి, జిల్లా జనరల్ సెక్రటరీ అడ్డాకుల ప్రవీణ్, పట్టణ యువ నాయకులు ఎం.కె ప్రవీణ్,మల్దకల్ మండల అధ్యక్షుడు తిమ్మప్ప,కేటి దొడ్డి మండల అధ్యక్షుడు మల్లేష్ గౌడ్,గట్టు మండల అధ్యక్షుడు మహబూబ్ ,గద్వాల మండల అధ్యక్షుడు యుగంధర్ , తదితరులు పాల్గొన్నారు.



# విజయవంతమైన మున్సిపల్ కార్మికుల 3వ జిల్లా మహాసభలు

### 22 మందితో ఏకగ్రీవంగా కమిటీ ఎన్నిక

గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 17(నమస్తే ఉదయం) మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయు అనుబంధం) జిల్లా మూడవ మహాసభలు విజయవంతంగా ముగిసాయని సిఐటియు గద్వాల జిల్లా అధ్యక్షుడు ఏ వెంకటస్వామి తెలిపారు. జిల్లా కేంద్రంలోని స్థానిక బృందావన్ గార్డెన్ ఫంక్షన్ లో జరిగిన మహాసభల సందర్భంగా 22 మందితో నూతన జిల్లా కమిటీ ఎన్నుకున్నారు. మున్సిపల్ వర్కర్స్ , ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడిగా వివి నరసింహ,జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా సంజీవరాజు,ఘట్టన్న,కోశాధికారిగా మహేందర్, ఉపాధ్యక్షులుగా మహేష్ కుమార్, లలితమ్మ, వీరేష్ గౌడ్, శివన్న సహాయ కార్యదర్శులుగా గడ్డం నరసింహ, %ం%. పద్మ, మహేశ్వరి యేసేపు లను రాష్ట్ర నాయకుల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లాలో ఇఎస్ఐ డిస్పెన్సరీని ఏర్పాటు చేయాలని,మున్సిపాలిటీలలో పని చేస్తున్న కాంట్రాక్టు అండ్ అవుట్ సోర్సింగ్ కార్మికులు అందరిని రెగ్యులర్ చేయాలని, రెగ్యులర్ అయ్యేదాకా కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని,మరణించిన కార్మికుల కుటుంబాలకు రావాల్సిన బెనిఫిట్స్ ఇవ్వాలని,కార్మికులకు నెల నెల వేతనాలు అందజేయాలని,కార్మికులకు పియఫ్ ఈయస్ఐ సక్రమంగా అందజేయాలనీ,ప్రతి మున్సిపాలిటీ లో పియఫ్ ను సక్రమంగా అమలు చేయడానికి ప్రత్యేకంగా అధికారిని నియమించాలని,మున్సిపల్ కార్మికుల పై అధికార వేధింపులు ఆపాలని, కార్మికులకు ఇవ్వవలసిన నెలవారీ సరుకులు నెల నెల అందజేయాలనీ, బట్టలు, రెయిన్ కోట్లు వెంటనే ఇవ్వాలని తదితర తీర్మానాలను ఆమోదించుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జనాగం రాజమల్లు, ఉపాధ్యక్షులు ఆకుల వెంకటేష్ మాట్లాడుతూ నూతన కమిటీకి అభినందనలు తెలియజేస్తూ జిల్లాలో మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎప్పటికప్పుడు నూతన కమిటీ స్పందించి మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు అన్నారు. ఈ మహాసభలలో సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పేర్ నరసింహ,నాలుగు మున్సిపాలిటీల కార్మికులు, వివో ఏ ల సంఘం జిల్లా అధ్యక్షులు డ్యాం అంజి,మండల అధ్యక్షులు తిమ్మప్ప, దరూర్ మండల నాయకులు బీమేష్ పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733